తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, అక్టోబర్ 17, 2025 | సంపుటి-1 సంచిక-305 పేజీలు-12
The Largest Readers Local Digital Daily


## ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి
- నిర్మాణాల పురోగతిని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి
- పాపన్నపేట్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వివరాలు 6లో




# ప్రైవేటు ఇష్టారాజ్యం..!

## నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు

- అమీన్‌పూర్‌లో అమలుకాని నిబంధనలు
- పర్యవేక్షణ లేని విద్యాశాఖ
- ఆమ్యామ్యాల మత్తులో అధికారులు
- అమీన్ పూర్ మండల పరిధిలో ఇష్టారీతిన విద్యాసంస్థలు, పట్టించుకోని విద్యాధికారులు
- పైన ఫంక్షన్ హాలు, కింద పాఠశాల, పక్కన దుకాణ సముదాయం
- అవసరంలేని విద్యాశాఖల నిబంధనలు, ఇష్టారితిన విద్యాసంస్థలు




అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగ ఇష్టారీతిన ఎవరికి ఇష్టం వచ్చిన స్థలాలలో వారే ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారు, విద్యాలయాలు అంటేనే భావి భారత పౌరులను తయారుచేసే దేవాలయాలు, విద్య మనిషికి నాగరికతను నేర్పి, ఔనీత్యాన్ని పెంపొందించి మనిషిని మహర్షిని చేస్తుంది, అలాంటి విద్యను విద్యాలయాలను వ్యాపారంగ మారుస్తూ విద్యా హక్కు చట్టంలోనీ నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా పాఠశాలలు నిర్వహణ కొనసాగిస్తున్నారు, అసలు అమీన్ పూర్ మండలంలో విద్య హక్కు చట్టం వర్తించద, అడ్డగోలుగా వెలుస్తున్న పాఠశాలలను నియంత్రించే విద్యావ్యవస్థ ఇక్కడ ఉంద, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇచ్చే ముడుపులకు దాసోహం అంటున్న కొందరు విద్యాశాఖలోని అవినీతి అధికారులు కనీస నిబంధనలు పాటించని విద్యాసంస్థలకు పచ్చ జెండా ఊపేస్తున్నారు. మరి దారుణం ఏంటంటే కొన్ని పాఠశాలలకు కనీస అనుమతులు కూడ లేకపోవడం, అసలు ఆ పాఠశాల పేరు చెప్తే ఇది కూడా ఉందా అని ముక్కున వేలేసుకుంటున్నారు, ముడుపులకు అలవాటు పడే కొందరు అవినీతి అధికారులు అక్రమంగ నిర్వహించబడే పాఠశాల యజమాన్యాలకు తెరవెనుక ఉండి యాజమాన్యాలకు సహకారాలు అందిస్తూ ఏమీ తెలియని అమాయకుల్లాగ అవునా అది ఉందా అసలు అది మా దృష్టికి రాలేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

- అమీన్ పూర్, (సిరిన్యూస్):

వివరాలు 2లో

## ప్రజాసేవకే నా జీవితం అంకితం !




7

- కళాశాలలో 114 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ
- బాధిత కుటుంబాలకు రూ.30 వేల ఆర్థిక సాయం
- త్వరలో కళాశాలకు డెస్కులు, ల్యాప్‌టాప్‌లు అందిస్తా..
- ప్రముఖ సంఘ సేవకుడు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

## మాడిఫైడ్ సైలెన్సర్‌లపై ఉక్కుపాదం

- ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు
- ట్రాఫిక్ నియమాలు మీ భద్రతకే
- ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలి

9



## స్కూల్ గేమ్స్ షురూ

3



- రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్‌చెరు వేదిక
- దేశంలో ఒలంపిక్స్ క్రీడలకు పీఎం కృషి
- ఎంపీ రఘునందన్‌రావు
- జాతీయ క్రీడలకు వేదికగా మారుస్తా
- ఎమ్మెల్యే జీఎంఆర్
- ముఖ్యఅతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్




# ప్రైవేటు ఇష్టారాజ్యం..!

## నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు

- అమీన్‌పూర్‌లో అమలుకాని నిబంధనలు
- పర్యవేక్షణ లేని విద్యాశాఖ
- ఆమ్యామ్యాల మత్తులో అధికారులు
- అమీన్ పూర్ మండల పరిధిలో ఇష్టారీతిన విద్యాసంస్థలు, పట్టించుకోని విద్యాధికారులు
- పైన ఫంక్షన్ హాలు, కింద పాఠశాల, పక్కన దుకాణ సముదాయం
- అవసరంలేని విద్యాశాఖల నిబంధనలు, ఇష్టారితిన విద్యాసంస్థలు




**అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగ ఇష్టారీతిన ఎవరికి ఇష్టం వచ్చిన స్థలాలలో వారే ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారు, విద్యాలయాలు అంటేనే భావి భారత పౌరులను తయారుచేసే దేవాలయాలు, విద్య మనిషికి నాగరికతను నేర్పి, ఔనీత్యాన్ని పెంపొందించి మనిషిని మహర్షిని చేస్తుంది, అలాంటి విద్యను విద్యాలయాలను వ్యాపారంగ మారుస్తూ విద్యా హక్కు చట్టంలోనీ నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా పాఠశాలలు నిర్వహణ కొనసాగిస్తున్నారు, అసలు అమీన్ పూర్ మండలంలో విద్య హక్కు చట్టం వర్తించద, అడ్డగోలుగా వెలుస్తున్న పాఠశాలలను నియంత్రించే విద్యావ్యవస్థ ఇక్కడ ఉంద, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇచ్చే ముడుపులకు దాసోహం అంటున్న కొందరు విద్యాశాఖలోని అవినీతి అధికారులు కనీస నిబంధనలు పాటించని విద్యాసంస్థలకు పచ్చ జెండా ఊపేస్తున్నారు. మరి దారుణం ఏంటంటే కొన్ని పాఠశాలలకు కనీస అనుమతులు కూడ లేకపోవడం, అసలు ఆ పాఠశాల పేరు చెప్తే ఇది కూడా ఉందా అని ముక్కున వేలేసుకుంటున్నారు, ముడుపులకు అలవాటు పడే కొందరు అవినీతి అధికారులు అక్రమంగ నిర్వహించబడే పాఠశాల యజమాన్యాలకు తెరవెనుక ఉండి యాజమాన్యాలకు సహకారాలు అందిస్తూ ఏమీ తెలియని అమాయకుల్లాగ అవునా అది ఉందా అసలు అది మా దృష్టికి రాలేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.**

**- అమీన్ పూర్, (సిరిన్యూస్):**

### కింద బడి, పైన బ్యాంకుట్ హాల్

ఒకే భవనంలో, కింద బడి, పైన బ్యాంకుట్ హాల్, మధ్యలో దుకాణ సముదాయాలు, జీవన ఆవాసాలు, అసలు ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేయాలంటే ఎలాంటి నిబంధనలు పాటించాలి, దేవాలయాలకు, శబ్దం కలిగించే వ్యాపార సముదాయాలకు, మద్యం దుకాణాలకు ఎంత దూరంలో ఏర్పాటు చేయాలి, ప్రైవేట్ విద్యా సంస్థ ఏర్పాటు చేసే ముందు సంబంధిత పత్రాలతో జిల్లా విద్యాశాఖ అనుమతులకు అర్జీ పెట్టుకోవాలి, ఆ పాఠశాలకు క్రీడా ప్రాంగణం ఉంద, అగ్ని ప్రమాద నివారణ వ్యవస్థ ఏర్పాటు చేశార, పాఠశాల భవనం నిత్యం వాహనాలు తిరిగే రోడ్డుకు ఎంత దూరంలో ఉంది, దేవాలయాలకు, మద్యం దుకాణాలకు ఎంత దూరంలో ఉందో పంచ నామాలు చూపించాలి, ఆ తర్వాత ఆర్జీ స్వీకరించిన జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు కలిసి పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది, కాగ ఇవేమీ లేకుండానే అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట్ గ్రామంలో యదేచ్ఛగ పాఠశాలను నడుపుతున్నారు, ఈ పాఠశాలకు ఏ నిబంధన ఆధారంగా అనుమతులు ఇచ్చారు జిల్లా మండల విద్యాధికారులకు తెలియాలి.

### నిబంధనలు పాటించని విద్యాలయాళపై అధికారులు దృష్టి సారించేన

అమీన్పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో ఒక భవనంలో పైన బ్యాంకెట్ హాలు, కింద అంతస్తులో పాఠశాల ఏర్పాటు చేయడం పలు అనుమానాలకు దారితీస్తుంది, అసలు ఈ పాఠశాలకు మండల విద్యాధికారులు అనుమతులు ఎలా జారీ చేశారు, అనుమతులు ప్రకారం ఒక దగ్గర అనుమతి తీసుకొని మరో దగ్గర పాఠశాల ఏర్పాటు చేశార, అలా ఏర్పాటు చేస్తే మండల విద్యాధికారి ఏం చేస్తున్నట్లు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు, ఏదైనా శుభకార్యం జరుగుతున్నప్పుడు, అట్టి కార్యంలో పెద్ద పెద్ద శబ్దాలతో పాటలు, నృత్యాలు, కేరింతలు చేస్తూ ఉంటే విద్యార్థులకు విద్య పట్ల ఏకాగ్రత ఎలా సాధ్యమవుతుంది, పరీక్షల సమయంలో ఎలా రాణిస్తారు, మండల విద్యాధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈ పాఠశాలను నిర్వహిస్తుంటే అట్టి అధికారి అటువైపు కూడా చూడకపోవడం ఎన్నో సందేహాలకు తావునిస్తుంది,

### ముడుపుల మత్తులో విద్యాశాఖ అధికారులు

మండలంలో పట్టణ పరిధిలో విచ్చలవిడిగా గల్లి గల్లికి పదుల చొప్పున ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేస్తూ ఉంటే మండల విద్యాశాఖ అధికారి మౌనంగా ఉండడానికి కారణమేమిటని పలువురు చర్చించుకుంటున్నారు, మున్సిపల్ పరిధిలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి, నిబంధనలను ఉల్లంఘించిన పాఠశాలను కట్టడి చేసి విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని పలువురు కోరుతున్నారు, ఇట్టి వ్యవహారంపై జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని నిబంధనలు బేఖాతార్ చేస్తూ నడుపుతున్న పాఠశాలలను కట్టడి చేసి విద్యా వ్యవస్థను సరిదిద్దాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.





# స్కూల్ గేమ్స్ షురూ

పటాన్ చెరు , (సిరి న్యూస్) :

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీలు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆతిథ్యంలో 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా జ్యోతిని అందించగా.. ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరతోష్ పంకజ్, పటాన్ చెరు శాసనస భ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలు క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగుర వేశారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఆయా జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్ చెరు వేదికగా నిర్వహించడం పట్ల స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే లభించడం పటాన్ చెరు ప్రజల అదృష్టం అన్నారు. 150 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో క్రీడాకారుల ప్రాతినిధ్యం అతి స్వల్పమన్నారు. ఒలంపిక్ క్రీడల్లో భారతదేశ విజయాల సంఖ్య పెరగాలంటే విద్యార్థి దశ నుండే చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలను భారతదేశంలో నిర్వహించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కోరారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోట ద్వారా ప్రథమ ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. సొంత నిధులు వెచ్చించి రాష్ట్ర స్థాయి క్రీడలను పటాన్ చెరు వేదికగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆమె అభినందించారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు సైతం పటాన్ చెరు వేదికగా నిలువబోతోందని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడా కారులకు ఆర్థిక సహకారం అందించడంతోపాటు వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని ఐదు మండలాల పరిధిలో మినీ స్టేడియాలు నిర్మించి క్రీడాకారులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్ లు వాలీబాల్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

- రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్‌చెరు వేదిక
- దేశంలో ఒలంపిక్స్ క్రీడలకు పీఎం కృషి
- ఎంపీ రఘునందన్‌రావు
- జాతీయ క్రీడలకు వేదికగా మారుస్తా
- ఎమ్మెల్యే జీఎంఆర్
- ముఖ్యఅతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్
- ఆకట్టుకున్న మార్చ్ ఫాస్ట్
- సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థి దశ నుండే క్రీడల పైఆసక్తి పెంపొందించాలి
- 150 కోట్ల జనాభాలో క్రీడాకారుల ప్రాతినిధ్యం పెరగాలి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- క్రీడల ద్వారా అద్భుత అవకాశాలు
- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య
- రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్ చెరు
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మూడు రోజులపాటు వాలీబాల్, కబడ్డీ అంశాల్లో రాష్ట్రస్థాయి క్రీడలు
- క్రీడాకారులకు అద్భుతమైన ఆతిథ్యం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్










# పోషకాహారంతోనే ఆరోగ్యం

- ఐసీడీసీ సూపర్వైజర్ సంతోషిమాత



**చిలిపిచెడ్,అక్టోబర్ 16 (సిరిన్యూస్) :** చిలిపిచేడు మండల కేంద్రమైన హై స్కూల్ లో పోషకా మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, సమతుల ఆహారం గురించి ఎనిమియా ఛాలెంజ్ గురించి ఆమెకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని మండల ఐసీడీసీ సూపర్వైజర్ సంతోషిమాత తెలిపారు గురువారం చిలిపిచేడు మండల కేంద్రమైన హై స్కూల్ పోషక మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సమతుల ఆహారం గురించి ఎనిమియ ఛాలెంజ్ గురించి ఆమె తెలియజేశారు స్థానికంగా దొరికే 37 రకాల ఆకుకూరల గురించి వివరించడం జరిగింది తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తయారు చేసి స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు పోషకాహారం పై వ్యాస రచన పోటీ డ్రాయింగ్ పోటీ నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు. చివరగా అందరితో పోషక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ విట్టల్, చందూర్ కాంప్లెక్స్, హెచ్ఎం రమేష్ చిలిపిచేడ్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ధనమూర్తి, చిలిప్ చేడు మండల్, ఆర్ఐ సునీల్ చౌహన్, వెంకటేశం, ప్రతిమ, అన్ని గ్రామాల అంగన్వాడీల టీచర్లు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులకు భయపడేది లేదు

- ఏన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**వెల్దుర్తి అక్టోబర్ 16,( సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వివో ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వివో ఏల సంఘం అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశాడు.మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చలో హైదరాబాద్ వెళ్తున్న వివో ఏ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు అక్రమ అరెస్టులను వివోఏలు ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 58 జీవో రద్దు చేయాలని రీడింగ్ విధానాన్ని రద్దు చేయాలని తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు మేము గత 20 సంవత్సరాలుగా వివో ఏలుగా పనిచేస్తున్నాము మాకు 5000 వేతనం సంఘం ఖాతాకు వచ్చేది అలా కాకుండా 20వేల రూపాయలు మా సొంత ఖాతాకు రావాలని ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, డ్రెస్ కోడ్,లాంటి సౌకర్యాలు అన్ని ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కల్పిస్తామని చెప్పింది ఇప్పటివరకు ఇచ్చిన హామీలను ఏది నెరవేర్చలేదని సెప్టెంబర్ చివరివారం వరకు చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని అందుకోసమే ఈ సెల్ఫ్ ముట్టడి కార్యక్రమం పెట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివో ఏల సంఘం అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి ధనలక్ష్మి,కోశాధికారి సృజన,వివో ఏలు మహేష్, శిరీష,ప్రియాంక,మాధవి,సుష్మ, శ్రీను,వరలక్ష్మి,నిర్మల, బాలమణి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ

# ఉచిత టీకా కార్యక్రమం



**చేగుంట అక్టోబర్ 16 (సిరిన్యూస్) :** చేగుంట మండలంలో రాష్ట్ర పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆదేశానుసారం,జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలం లో ఉన్న రైతుల పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల పశువైద్య అధికారి డాక్టర్ కావ్య మీడియా తో తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకిన జీవాలు,కాళ్లలో పుండ్లు ఏర్పడి,నడవలేక పోవడం, నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయలేవని అన్నారు. ఈ వ్యాధి వలన పశువులలో తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం, పని సామర్థ్యం తగ్గడం తో, రైతుకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. రైతులకు నష్టాల నుంచి కాపాడడానికి ప్రభుత్వం తరపున మండలంలో గ్రామాల వారిగా ఈ నెల 15 నుంచి నవంబర్ 8 వరకు ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 3 నెలలు పై బడిన అన్ని గో జాతి, గేదె జాతి పశువులకు ఈ టీకాలు వేయించాలని, చూడి పశువులకు సైతం ఈ టీకాలు సురక్షితమని అన్నారు. టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు గా చెవి పోగు వేసి, వాటి వివరాలు, పశు పోషకుల వివరాలను భారత్ పశుధన్ అప్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. గాలి కుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ద డానికి రైతులు సహకరించాలని డాక్టర్ కావ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ రాజి రెడ్డి, గోపాల మిత్ర ప్రశాంత్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై

# కాంగ్రెస్ పూటకో మాట

- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్



**శివంపేట్ అక్టోబర్ 16 ( సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్ అధ్యక్షతన పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నాడు అని ఒకసారి రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధ్యమని ఓసారి.. పార్టీ పరంగా అని మరోసారి.. బిల్లుల ద్వారా ఇస్తామని ఇంకోసారి.. ఆర్డినెన్స్ అని ఓనాడు.. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత అని ఇంకోనాడు.. జీవో ద్వారా అని మరో నాడు.. ఇట్ల ఒకే అంశంపై ఐదు విధాలుగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకే చెల్లుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై బి ఆర్ ఎస్ కే స్పష్టత ఉందని ,ఓబీసీ శాఖ ఉండాలని కోరింది కేసీఆర్ అని గుర్తు చేశారు. పత్రిక సమావేశ కార్యక్రమంలో శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, శివంపేట గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, శివంపేట మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

# గూడూరు గురుపీఠంలో ప్రత్యేక పూజలు



**శివంపేట్ అక్టోబర్ 16 ( సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజి ల్లుతున్న గూడూరు శ్రీగురు పీఠంలో గురువారం సందర్భంగా షిరిడి సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్ర నామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన ఆర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వ ర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతోపూజా కార్య క్రమాలు నిర్వహించారు. షోడోపచారపూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలునిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంక ల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించారు. ఈసందర్భంగా గురువారం శ్రీ గురు పీఠంలో పాల్గొన్న భక్తులకు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షు లు జిన్నారం పెద్దగోని జి. శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు . ఈ కార్యక్రమంలో గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మండలంలోని వివిధ పత్రికా విలేకరులు గురు పీఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**వెల్దుర్తి అక్టోబర్ 16, ( సిరి న్యూస్) :** జిల్లావ్యాప్తంగా జరుగుతున్న పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాలు సందర్భంగా గురువారం ఉదయం పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకటయ్య శెరిలా గ్రామంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీకాలు సరిగ్గా ఇస్తున్నారా లేదా తదితర వివరాలను పరిశీలించారు. అలాగే రిజిస్టర్ లో నమోదు ఎలా చేస్తున్నారు తనిఖీ చేశారు. రైతులందరూ తమ పాడి పశువులకు టీకాలు ఇప్పించుకోవాలని వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో పశు హోంవర్ధక శాఖ మండల వైద్యాధికారిని రేఖారాస్యజ్ఞ, సహాయ అధికారి ఫజల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికపై పట్టుసాధించాలి

- ఎస్పీ శ్రీనివాస్ రావు
- వార్షిక తనిఖీలో భాగంగా నార్సింగి పోలీస్ స్టేషన్ తనిఖీ, సిబ్బందికి పలు సూచనలు





**నార్సింగి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):** వార్షిక తనిఖీ లలో భాగంగా నార్సింగి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ డీ.వీ శ్రీనివాస రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారెక్స్, స్టేషన్ రికార్డులను ఎస్పీ పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ లోని స్వాధీనం చేసుకున్న, కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసు పై నాణ్యమైన దర్యాప్తు జరపాలని, స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తు ను ఆన్లైన్ లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ. బీమరి సృజన కు సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు (వీపీఓ) తమకు కేటాయించిన గ్రామాల పై పూర్తి అవగాహన ఉండి, గ్రామ పెద్దలు, యువత తో మంచి బంధాలు ఏర్పరుచు కోవాలని సూచించారు. స్టేషన్ పరిధి లోని కేడి లు, అనుమానితులు, రౌడీల పై తరచూ నిఘా ఉంచి ఆన్లైన్ లో నమోదు చేయాలని, అనుమానితులను పాపిలోన్ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్స్ గా గుర్తించి ఆయా ప్రాంతాలలో నిఘా కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు. స్టేషన్ రికార్డులు పార్ట్ 1 నుంచి 5 పెండింగ్ లేకుండా చూసుకోవాలని, పెండింగ్ కేసుల పై సమీక్ష జరిపి దీర్ఘ కాల పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివారణకు పాఠశాలలు, కళాశాలలు, పని ప్రదేశాల లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాల ను అదుపులోకి తీసుకోవాలని, బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డయల్-100 కాల్స్ కు త్వరిత గతిన స్పందించాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చిన అన్ని రకాల సాఫ్ట్ వేర్ అప్లికేషన్ల పై సిబ్బంది పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో వినియోగించాలని ఆదేశించారు. విధి నిర్వహణ లో అంకిత భావంతో పని చేయాలని, కేటాయించిన విధులను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది పిల్లల చదువుల పై ఆరా తీసి ఉన్నత చదువులు చదివిస్తున్న సిబ్బందిని అభినందించారు. విధుల పరంగా, వ్యక్తి గతంగా ఎలాంటి సమస్య ఉన్నా తాను నేరుగా అందుబాటులో ఉంటానని ఎస్పీ శ్రీనివాస్ రావు హామీనిచ్చారు. అనంతరం నార్సింగి శివారులోని పోలీస్ ఫైరింగ్ రేంజ్ ను పరిశీలించి, రేంజ్ లోని సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, రేంజ్ స్థితి గురించి తెలుసుకుని, సిబ్బంది శిక్షణా ప్రమాణాలను సమీక్షించి పలు సూచనలు చేశారు. తనిఖీ లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ ఉచిత టీకా కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్ సుధాకర్



**నార్సింగి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):** రాష్ట్ర పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆదేశానుసారం జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల పశువైద్య అధికారి డాక్టర్ సుధాకర్ దేశముఖ్ మీడియా తో తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకిన జీవాలు కాళ్లలో పుండ్లు ఏర్పడి నడవలేక పోవడం, నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయలేవని అన్నారు. ఈ వ్యాధి వలన పశువులలో తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం, పని సామర్థ్యం తగ్గడం తో రైతుకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. రైతులకు నష్టాల నుంచి కాపాడడానికి ప్రభుత్వం తరపున మండలంలో గ్రామాల వారిగా ఈ నెల 15 నుంచి నవంబర్ 8 వరకు ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 15 నాడు దర్గా తాండా, 16 న సిక్కు తాండా లో నిర్వహించామని, 17 నుంచి 18 వరకు శంఖాపూర్ లో, 19-22 వరకు జప్తి శివునూరు, 23 కాసులాపూర్, 24 వల్లూరు, భీం రావు పల్లి 25, 26 నుంచి 30 నర్సంపల్లీ, 31-2 నవంబర్ వల్లభాపూర్, శేరిపల్లి లో 3, 4 న, నార్సింగి లో 5 నుంచి 8 వరకు టీకా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 3 నెలలు పై బడిన అన్ని గో జాతి, గేదె జాతి పశువులకు ఈ టీకాలు వేయించాలని, చూడి పశువులకు సైతం ఈ టీకాలు సురక్షితమని అన్నారు. టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు గా చెవి పోగు వేసి, వాటి వివరాలు, పశు పోషకుల వివరాలను భారత్ పశుధన్ అప్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. గాలి కుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రైతులు సహకరించాలని డాక్టర్ సుధాకర్ దేశముఖ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ స్వామి, గోపాల మిత్ర ఎం.డీ ఫజల్, నరహరి పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ ను పరామర్శించిన మెన్నేని

- నివాళులర్పించిన మహీంద్రా అండ్ మహీంద్రా ప్రెసిడెంట్ భీంరావ్



**మెదక్ అక్టోబర్16 (సిరిన్యూస్)** రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమి షన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కు ఇటీవల పితృవియోగం కలిగిం ది.ఆయన తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య మరణించిన విషయం తెలుసు కుని మహీంద్రా అండ్ మహీంద్రా మాజీ అధ్యక్షులు మెన్నేని మద న్మోహన్ రావు గౌరవ అధ్యక్షులు భీమ్ రావు లతో కలిసి సిద్ధిపేట జిల్లా, చిన్న కోదూరు మండలం గంగాపూర్ గ్రామంలో ఎర్రోళ్ల విజ్జ య్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ ను కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి కల్పించారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు వందన ఎంపిక



**కౌడిపల్లి అక్టోబర్ 16 (సిరి న్యూస్):** రాష్ట్రస్థాయి అండర్ 14 యోగ పోటీలకు మండల పరిధి సదాశివ పల్లి గ్రామానికి చెందిన చెప్యాల వందన ఎంపికైంది ఈనెల 26వ తేదీన సంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి లో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ఆమె పాల్గొన నుంది వందన ప్రస్తుతం నర్సాపూర్ లో శ్రీ వాత్సల్ గురుకుల్ పాఠశాలలో ఏడవ తరగతి అభ్యసిస్తుంది కాగా ఇటీవల ఇంటర్ స్కూల్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025 , స్వామి వివేకానంద స్కూల్ ఆఫ్ యోగ రంగారెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో నిర్వహించిన ఛాంపియన్ షిప్ 2025 ఎస్ జి ఎఫ్ ( స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ జోన్ ) అండర్ 14 విభాగంలో వందన పాల్గొని రజిత ( సిల్వర్ ) పథకం సాధించింది దీంతో వందన ను రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైంది. పాఠశాల చైర్మన్ కే సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ బాలజ్యోతి వందన ను అభినందించారు. వందన భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని శ్రీవాత్సల్ గురుకుల్ ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించింది. దీంతో చిన్నారి వందనను గ్రామస్తులు తదితరులు అభినందించారు.

# చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలి



**పెద్ద శంకరంపేట అక్టోబర్ 16 సిరి న్యూస్ :** చిన్నారులకు తల్లులు క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారాన్ని అందించాలని అంగన్వాడీ ఉపాధ్యాయుని సరళ అన్నారు గురువారం పెద్ద శంకరంపేట పట్టణంలోని 9వ నంబర్ అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాల ఆహార వారోత్సవాలు సందర్భంగా ఈ పోషణ మాసంలో అంగన్వాడి కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు చిన్నారులకు బాలింతలకు గర్భవతులకు పోషక ఆహారం అందించేందుకు ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసిందని వీటిని గర్భవతులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ పోషణ అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలతో పాటు జింక్ ఫుడ్ గురించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు తమ కేంద్రానికి వచ్చే పిల్లలకు కానీ గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం తీసుకుంటే చిన్నారుల ఎదుగుదల చాలా బాగుంటుందని గర్భవతులు పండంటి బిడ్డల కు జన్మనిస్తారని ఆమె పేర్కొన్నారు.

## మంజీరాలు గల్లంతయిన

# యువకుడి శవం లభ్యం



**కొల్చారం అక్టోబర్ 16( సిరి న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన కన్నె బోయిన సురేష్ 23 నాలుగు రోజుల క్రితం చాపల వేట కోసం వెళ్లి మంజీరా వరదలో కొట్టుకుపోవడంతో గత నాలుగు రోజుల్లో నుండి సురేష్ శివ కోసం వెతకగా గురువారం నాడు తుమ్మల బొడ్డే ప్రాంతంలో శవం లభ్యమైనట్లు గ్రామస్తులు పోలీసులు తెలిపారు ఎన్ డి ఆర్ ఎఫ్ బలగాలు పెద్ద ఎత్తున వెతికి ఎట్టకేలకు శవాన్ని కనుక్కున్నారు.





# ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి
- నిర్మాణాల పురోగతిని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి
- పాపన్నపేట్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్ 16 (సిరిన్యూస్) :** నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు గురువారం పాపన్నపేట మండలంలోని పొడ్చన్ పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని.ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు.తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని..కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను, గన్ని సంచులకు సంబందించిన వివరాలని,రిజిస్టర్లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతగా జరగాలని జిల్లా కలెక్టర్ అధికార్లను ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలా న్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి టీవీ బహుకరణ



**మనోహరాబాద్, అక్టోబర్ 16. సిరి న్యూస్) :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఉన్న గ్రంథాలయానికి స్థానిక తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డి తన సొంత డబ్బులతో టీవీని గురువారం బహుకరించి ప్రారంభించారు. గత కొన్ని రోజుల క్రితం యువకులు గ్రంథాలయానికి టీవీ కావాలని కోరగా యువకుల కోరిక మేరకు టీవీని బహుకరించినట్లు చిటుకుల మహిపాల్ రెడ్డి తెలిపారు. గ్రంథాలయంలో ఉన్న విలువైన పుస్తకాలను ద్వారా యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టీవీలో ప్రసారమయ్యే క్రీడలు, యోగాసనాలు, విద్య, ఉద్యోగాల, ఉపాధి గురించి వచ్చే వాటిని తిలకించి వాటిని అనుసరించి సద్వినియోగం చేసుకోవాలని యువకులకు మహిపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జావిద్ భాష, మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మన్నే ధర్మేందర్ ముదిరాజ్, నాయకులు తప్పేట శ్రీనివాస్ ముదిరాజ్ లతోపాటు యువకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు సీఎంతోనే సాధ్యం



**మనోహరాబాద్, అక్టోబర్ 16. సిరి న్యూస్) :** బీసీ రిజర్వేషన్లు సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన మనోహరాబాద్ కు వచ్చిన సందర్భంగా కాళ్లకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కరాటే మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు వీరబోయిన నరేష్ ముదిరాజ్, నాయకులు వీరబోయిన రమేష్ ముదిరాజ్, నత్తి యాదగిరి ముదిరాజ్ తదితరులు ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు, ఎస్సీ, ఎస్ టి, మైనార్టీ వర్గాలు రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం కోసం 48 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ప్రతిపక్షాలు ఏకమై అడ్డుకున్నా బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం పోరాటం చేస్తారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ వర్గాల వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇవ్వాలని తెలిపారు.

# బీసీల జోలికొస్తే ఖబర్దార్

- 57. 6%ఉన్న బీసీలకు 42%రిజర్వేషన్లు ఇస్తే మీకెందుకు కడుపు మంట
- రెడ్డి జాగృతి నాయకుల చర్యలకు నిరసనగా ఈనెల 18న తెలంగాణ బంద్ కు పిలుపు
- జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల శ్రీకాంత్



**మెదక్ అక్టోబర్ 16 (సిరిన్యూస్)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై మరో ఉద్యమంకు సిద్ధంగా కావాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవన్ లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.జనాభా ప్రాతిపదికన బీసీ లకు రాష్ట్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ లు కల్పిస్తే కొంతమంది రెడ్డి జాగృతి నాయకులు హై కోర్టు స్టే కు వెళ్లడం విడ్డురం అన్నారు. వారి చర్యలకు నిరసనగా తెలంగాణ జేఏసీ బీసీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18 న తెలంగాణ బందును విజయవంతం చేయాలన్నారు. మేమెంతో మాకు అంతా నినాదంతో గత దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న బీసీలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటి కుటుంబ సర్వే చేసి ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల ను ప్రశ్నిస్తూ... కొంతమంది రెడ్డి జాగృతి నాయకులు మరియు ఇతర వర్గాల వారి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. మరి తక్కువ జనాభాఉన్న అగ్రవర్ణాల వారికి ఈడబ్ల్యూఎస్ కోటా కింద ఇచ్చిన జీవోను వ్యతిరేకించి బీసీలము ఏ ఒక్కరం కూడా కోర్టుకు వెళ్లలేదన్నా రు. మరి మా స్థానిక సంస్థల రిజర్వేషన్ల పైన జనాభాలో 57.6% ఉన్న మాకు 42% రిజర్వేషన్ ఇస్తే మీకెందుకు అంత కడుపు మంట అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారాం మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, కొండన్ సురేందర్ గౌడ్, గూడూరు కృష్ణ,మాజీ కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు,నార్వ లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్, శంకర్ గౌడ్, అనిల్ కుమార్, మల్కాజి సత్యనారాయణ,చింతల నర్సింలు,ఎమ్మార్పీఎస్ నేతలు, పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలకల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రంగాచారి

**మనోహరాబాద్, సెప్టెంబర్ 16. సిరి న్యూస్) :** మండలంలోని కాళ్ళకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా జున్నోజి రంగచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం కాళ్లకల్ లో మండల పార్టీ అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి అధ్యక్షతనలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా కనిగిరి అమరేందర్, ప్రధాన కార్యదర్శిగా సర్విన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కుమ్మరి మహేష్, ఉపాధ్యక్షునిగా మైలారం జానీ, ప్రధాన కార్యదర్శిగా జావిద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నాయకులు దండు సత్యనారాయణ ముదిరాజ్, మేడ్చల్ రామస్వామి, నరసింహ చారి, పాల్గొన్నారు.





# ప్రజాసేవకే నా జీవితం అంకితం !



- కళాశాలలో 114 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ
- బాధిత కుటుంబాలకు రూ.30 వేల ఆర్థిక సాయం
- త్వరలో కళాశాలకు డెస్కులు, ల్యాప్‌టాప్‌లు అందిస్తా..
- ప్రముఖ సంఘ సేవకుడు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

కొందరు పదవి ఉంటేనే ప్రజా సేవ చేస్తారు..మరికొందరు ప్రజాసేవ చేస్తూ పదవులు పొందుతారు..కానీ పదవి ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజాసేవలోనే మమేకమై తన జీవితం అంకితం చేస్తానని శివంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా నిరూపిస్తున్నారు. ఎన్నో సామాజిక సేవలో పాలు పంచుకున్న మహేశ్‌గుప్తా తాజాగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. శివంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 114మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త తన సొంత నిధుల నుండి ఏకరూప యూనిఫామ్స్ (దుస్తులు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పబ్బా మహేష్ గుప్త కు కళాశాల ప్రిన్సిపల్ శైలజ విజ్ఞప్తి మేరకు కళాశాలకు డెస్కులు, ల్యాప్‌టాప్‌లు త్వరలో అందిస్తానని హామీనిచ్చారు. తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని మహేష్ గుప్తా అన్నారు. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మంచిగా చదువుకొని జిల్లాలో మంచి ర్యాంకులు తీసుకురావాలని కోరారు.

-శివంపేట, అక్టోబర్ 16 (సిరి న్యూస్)





### బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం...

శివంపేట మండలంలోని ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాన్ని జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, శివంపేట తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పరామర్శించారు. మండలంలోని బిఖ్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలో ధనావత్ ధన్ సింగ్, నాను తండాలోని హరి సింగ్, సిత్య తండాలో రాములు నాయక్, అనారోగ్యంతో మరణించడం జరిగింది. ప్రతి కుటుంబానికి 5000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గంగాయపల్లి గ్రామపంచాయతీ లోని ఎండి మైమద్, సైదు గారి బాలయ్య, ఇటీవలే మరణించిన విషయం పవన్ గుప్తా ద్వారా విషయం తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ప్రతిరోజు ప్రజా సేవలో కష్టమొచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులురాజా రమణగౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,స్థానిక సర్పంచ్ తాజా మాజీ పత్రాలశ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీ నరసయ్య పిఏ సి ఎస్ డైరెక్టర్,పాపమొల్ల యాదగౌడ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు, కొంతన్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మగ్దుం పూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్,దంతన్ పల్లి,మాజీ సర్పంచ్, దుర్గేష్,తాజా మాజీ వార్డ్ సభ్యులు, బాసంపల్లి పోచగౌడ్ వంజరి కొండల్,కొవ్వూరి వెంకటేష్, ముయ్యడిసింహం,కమలయ్య గారి లక్ష్మీనారాయణ,పంబాల సంతోష్,అలాగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,నాగేశ్వరరావు బాసంపల్లి రామాగౌడ్ , త్రినేష్ గౌడ్ రవినాయక్ నవీన్ అశోక్,అరిగే ముత్యాలు పి ఎం జి యువసేన సభ్యులు కళాశాల సిబ్బంది కరుణాకర్ ,మాజీ వార్డు సభ్యుడు సుశీల సురేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ నాయ క్ హనుమంతు విట్టల్ లక్ష్మణ్. బీక్య తాండ, మాజీ వార్డ్ మెంబర్ కిషన్ కోలా పింక్, యువ నాయకులు రాజేందర్ కే రాజు కే బీక్య దుర్గ్య జై సింగ్ బాల్ సింగ్, చందర్, కూన్య ,సాల్య డి సురేష్ ,రవీందర్, సామ్య, సాక్రియ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులను కళాశాల తరుపున సన్మానించడం జరిగింది .

# ఓటర్లకు గుర్తింపు కార్డులను అందించాలి




- రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

**మెదక్ అక్టోబర్16 (సిరిన్యూస్)** నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులుకలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవోలు,మెదక్ రమాదేవి,నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లుతదితరులు పాల్గొన్నారు.

# ఓ ఆటో డ్రైవర్ ఉపాధ్యాయుడిని బెదిరించి దారిదోపిడీ



- నర్సాపూర్ లో వరుస దారిదోపిడీలు

**నర్సాపూర్,అక్టోబర్ 16 (సిరి న్యూస్) :** ఓ ఆటో డ్రైవర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిని కత్తితో చంపుతామని బెదిరించి నగదు, పర్సు అపహరించిన సంఘటన నర్సాపూర్ పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల మండలం, అన్నారం గ్రామానికి చెందిన తుంగని కిష్టయ్య నర్సాపూర్ మండల పరిధిలోని మంతూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గురువారం నాడు కొల్చారం తహసిల్దార్ కార్యాలయానికి పని నిమిత్తం వెళ్లడం జరిగింది. అన్నారం గ్రామానికి తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 3.20 గంటలకు కొల్చారం బస్టాండ్ వద్ద రోడ్డుపై నిలబడగా ఓ ఆటో అక్కడకు రాగా అందులో ఎక్కడం జరిగింది. నర్సాపూర్ చౌరస్తా రాగానే అన్నారం వైపు వెళ్లకుండా తూప్రాన్ వైపు డ్రైవర్ ఆటోను వేగంగా నడిపారు నర్సాపూర్ శివారులోని గ్యాస్ గోడౌన్ వద్ద ఎడమ వైపు గల కుంట వైపు తీసుకెళ్ళడం జరిగింది. ఆటో డ్రైవర్ తో కలిపి ముగ్గురు వ్యక్తులు కత్తి చూపించి చంపుతామని బెదిరించి, కిష్టయ్యను కొట్టి, కాళ్ళతో తన్ని, తన వద్ద గల చరవాణిని, పర్సు లాక్కొని. పర్సులో రూ.1200 తీసుకున్నారని కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ కుమార్ వెల్లడించారు. నర్సాపూర్ లో వరుస దొంగతనాలు చోటుచేసుకోవడంతో పట్టణ వాసులు భయాందోళన గురైవుతున్నారు.

# చిలిపిచెడులో ఐకేపీ వీవోఏల ముందస్తు అరెస్ట్




**చిలిపిచెడ్,అక్టోబర్16(సిరిన్యూస్) :** ఐకెపి వివోఎల సమస్యలు పరిష్కరించాలని, హైదరాబాద్లోని సెర్ప్ ఆఫీస్ ముట్టడికి వెళ్తున్న ఐకెపి వివోఏ లను మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఐకెపి వివోఎల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్లోని సెర్ప్ ఆఫీసు ముట్టడికి వెళ్తున్న ఐకెపి వివో ఏ లను మెదక్ జిల్లా స్లిప్పేదు మండల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు అనంతరం మండల వివో ఏలు మాట్లాడుతూ ప్రతినెలా కనీసం రూపాయలు 20,000 జీతం ఇవ్వాలని ప్రతి గ్రామానికి సంఘానికి ట్యాబ్,నెట్వర్క్, సౌకర్యం కల్పించాలన్నారు. 58వ జీవో నంబర్ రద్దుచేసి సెర్ఫ్ ఉద్యోగుల గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ప్రమాద బీమా కల్పించాలన్నారు గ్రామ సంఘాల ట్రెండింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని కోరారు అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలన్నారు.బకాయి పాడిన శ్రీనిధి నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివో ఏలు వీరమని,బాగయ్య, మాధవి, రేణుక,సరిత, లక్ష్మీ, మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా పనిచేయాలి

- అదనపు కలెక్టర్ నగేష్
- గ్రామ పాలన అధికారులు సాదా బైనామా ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలి



**చేగుంట అక్టోబర్ 16,సిరి న్యూస్)** చేగుంట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ నగేష్ తహసీల్దార్ కార్యాలయంలో సమావేశ నిర్వహించి, గ్రామ పాలన అధికారుల,పనితీరు, ముఖ్యంగా గ్రామ పాలనాధికారులు సాదా బై నామ ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలని, తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు,అర్హులైన లబ్దిదారులకు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యాలయ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై పరిష్కారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , శివ ప్రసాద్, ఆర్. ఐ సంతోష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్టోబర్ 18న తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు పిలుపు

- బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా నిలుద్దాం నేషనల్ బీసీ సంగం రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ పిలుపు



**పెద్ద శంకరంపేట అక్టోబర్ 16 సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు నిలిపివేసిన హైకోర్టు తీర్పుపై బీసీ సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 18, 2025 (శనివారం) రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చారు.నేషనల్ బీసీ సంగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ ఈ బంద్‌కు మద్దతు ప్రకటిస్తూ..బీసీ సమాజ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలి. ఇది కేవలం ఒక బంద్ కాదు మన స్వాభిమాన పోరాటం అని పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థి సంఘాలు కూడా ఈ బంద్‌కు మద్దతు తెలుపుతూ, రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా తరగతులు, కార్యక్రమాలు నిలిపివేసి ఐక్యతను ప్రదర్శించాలని కోరాయి. విద్యార్థులే సమాజ భవిష్యత్తని, వారి మద్దతు ఈ ఉద్యమానికి బలాన్నిస్తుందని నాయకులు పేర్కొన్నారు. బంద్‌ను శాంతియుతంగా విజయవంతం చేయాలని, అలాగే బీసీ సమాజానికి సమాన హక్కులు, సరైన ప్రతినిధిత్వం కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.





# మాడిఫైడ్ సైలెన్సర్‌లపై ఉక్కుపాదం

- ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు
- ట్రాఫిక్ నియమాలు మీ భద్రతకే
- ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలి
- సురక్షిత ప్రయాణానికి ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలి
- బైకులకు అధిక శబ్దం చేసే మాడిఫైడ్ సైలెన్సర్ల లను రోడ్ రోలర్ తో ధ్వంసం
- సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్



**సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి అందరి సహకారం అవసరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించండి, అనవసరమైన శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండండి. తల్లిదండ్రులకు మీ పిల్లలు మాడిఫైడ్ సైలెన్సర్‌లు వాడకుండా చూడలని, ఇది చట్టవిరుద్ధమే కాక, ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్య అని అన్నారు. త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు, ఓవర్ స్పీడ్, మాడిఫైడ్ సైలెన్సర్‌లు ఉన్న ద్విచక్ర వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. వాహనాల నెంబర్ ప్లేట్లు యం.వి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ ఇతర ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు.**

**(జీ.పరంజ్యోతి సంగారెడ్డి ప్రతినిధి)**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

సంగారెడ్డి పట్టణంలో శాంతిభద్రతలు, నేరాలు నియంత్రణ, వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు నివారించడం, రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా సంగారెడ్డి టౌన్ పరిధిలో విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్ల బైకర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. గత 3 రోజులుగా సంగారెడ్డి పట్టణం పరిధిలో ట్రాఫిక్ పోలీస్ లు ప్రత్యేక తనిఖీలు చేపట్టి ద్విచక్ర వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్ల ద్వారా అధిక శబ్దం చేసే 106 సైలెన్సర్ లను గురువారం సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ అధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద రోడ్ రోలర్ తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ కొంతమంది ఆకతాయిలు రోడ్లపై, కాలేజీల వద్ద, బహిరంగ ప్రదేశాలలో బైకులకు అధిక శబ్దం చేసే మాడిఫైడ్ సైలెన్సర్‌లు అమర్చుకుని భయాందోళన కలిగిస్తున్నారన్నారు. దీనివల్ల శబ్ద కాలుష్యం ఏర్పడి, ప్రజలకు ఎంతో నష్టం కలుగుతోందన్నారు. అనుమతిలేని మాడిఫైడ్ సైలెన్సర్‌ల వలన బైక్‌లు చేసే గట్టిగా శబ్దం వృద్ధులకు, చిన్నారులకు, ఇతర రోడ్డుపై ప్రయాణిస్తున్నవారికి తీవ్రమైన అసౌకర్యాన్ని కలిగిస్తోందని, ఇది కేవలం అసౌకర్యం మాత్రమే కాకుండా, ధ్వని కాలుష్యానికి దారితీస్తుందన్నారు. దీని వలన మానసిక ఒత్తిడి, హృదయ సంబంధిత సమస్యలు వంటి ఆరోగ్యపరమైన ప్రభావాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. మోటార్ వాహనాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ వాహన తయారీదారులు ఇచ్చిన ఒరిజినల్ సైలెన్సర్‌ను తొలగించి, అధిక శబ్దం చేసే సైలెన్సర్ అమర్చిన ద్విచక్ర వాహనాలను ఉపేక్షించమన్నారు. ఇటువంటి వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, శబ్ద కాలుష్యం సృష్టించే బైకులపై చట్టపరమైన చర్యలు చేపట్టి, జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. మాడిఫైడ్ సైలెన్సర్‌లను ఉపయోగించడం మోటార్ వాహనాల చట్టం కింద నేరమని, ప్రజల భద్రత, శాంతి భద్రతలను కాపాడటం పోలీసుల బాధ్యత అని తెలిపారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది ఆకతాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి డ్రైవ్‌లు కొనసాగుతాయని, మాడిఫైడ్ సైలెన్సర్‌లను ఉపయోగించవద్దని, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని ప్రజలకు, ముఖ్యంగా యువతకు విజ్ఞప్తి చేశారు. సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి అందరి సహకారం అవసరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించండి, అనవసరమైన శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండండి. తల్లిదండ్రులకు మీ పిల్లలు మాడిఫైడ్ సైలెన్సర్‌లు వాడకుండా చూడలని, ఇది చట్టవిరుద్ధమే కాక, ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్య అని అన్నారు. త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు, ఓవర్ స్పీడ్, మాడిఫైడ్ సైలెన్సర్‌లు ఉన్న ద్విచక్ర వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. వాహనాల నెంబర్ ప్లేట్లు యం.వి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ ఇతర ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ తో పాటు, సంగారెడ్డి ట్రాఫిక్ సిఐ రామకృష్ణారెడ్డి, సంగారెడ్డి పట్టణ సీఐ రమేష్, సంగారెడ్డి రూరల్ సీఐ క్రాంతి కుమార్, సీఐ మహేష్ గౌడ్, రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ సాయిలు, ఎస్సై హారిక, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







# పౌష్టికాహారం ద్వారానే సమతుల్య ఆరోగ్యం

- గర్భిణీలు, బాలింతలు, పిల్లలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో అంగన్వాడీ పోషక ఆహార మాసోత్సవాలు సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం
- ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**పటాన్ చెరు, అక్టోబర్ 16 (సిరి న్యూస్) :** గర్భిణీ స్త్రీలు, బాలింతలు, బాల బాలికలు ప్రతి రోజు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సమతుల్య ఆరోగ్యం సాధ్యమవుతుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం భవనంలో సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ (ఐ సి డీ ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషక ఆహార మాసోత్సవాలు, సామూహిక శ్రీమంతాలు, అక్షరా భ్యాసల కార్యక్రమాలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లతో కలిసి పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్ ప్రదర్శనను తిలకించారు. అనంతరం 250 మంది గర్భిణి మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. 50 మంది చిన్నారులకు అన్నప్రాసన, 50 మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, బాలబాలికల ఆరోగ్య పరి రక్షణలో అంగన్వాడీల పాత్ర ప్రశంసనీయమైనది అన్నారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మహిళలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆరోగ్య తెలంగాణ కోసం పాటు పడుతున్నారని అన్నారు. చిన్న వయసు నుండి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా యుక్త వయసులో అనారోగ్య సమస్యలు తలెత్తవని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అంగన్వాడీ ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ రీజినల్ జాయింట్ డైరెక్టర్







మోతి, ఐసిడిఎస్ జిల్లా అధికారి లలిత కుమారి, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచం ద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, సిడిపిఓ జయరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక గడపగడప ప్రచారం

- బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జి ఆదర్శ్ రెడ్డి

**అమీన్ పూర్, సెప్టెంబర్ 16 (సిరిన్యూస్) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగ ఎర్రగడ్డ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత విజయం లక్ష్యంగా గడపగడప ఎన్నికల ప్రచారం నిర్వహించిన పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను రెండు సంవత్స రాలలో అమలు చేయలేకపోవడం, అధికా రంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎండగడుతూ, పేదలకు మేలు



చేసే షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి, రైతులకు రైతుబంధు రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు కేవలం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పాలనలోని సాధ్యమయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ హయాంలో అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సంక్షేమం మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఓటర్లకు వివరిస్తూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ద్వారా ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి అని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, అల్లాపూర్ కార్పొరేటర్ సబిహ గౌసిద్దీన్, బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్, మేరాజ్ ఖాన్, నాగరాజు, మాణిక్ యాదవ్, ఓం ప్రకాష్, సంపత్ గౌడ్, కృష్ణ కాంత్ చిన్న, వెంకటరెడ్డి, బీరప్ప, నరేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం పై అవగాహన పెంచుకోవాలి

- మాదిరి ప్రిథ్వీరాజ్
- వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు

**పటాన్ చెరు, అక్టోబర్ 16 (సిరి న్యూస్):** పటాన్ చెరు పట్టణం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం నిర్వహించిన ఫీల్డ్ ట్రిప్ లో విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. పటాన్ చెరు పట్టణం లోని జె.పి ఫార్మ్స్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రిథ్వీరాజ్ సమక్షంలో, విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువుల వినియోగం, పంటల పెంపకం విధానాల గురించి వివరణాత్మకంగా తెలియ జేశారు. చిన్నారులు స్వయంగా పంట పొలాలను సందర్శించి, వరి పంట, కూరగాయ పంటలు, కొబ్బరి చెట్లు, టేకు చెట్లు, జామ చెట్లు, మామిడి చెట్లు, ఉసిరికాయ, నిమ్మకాయ, మునక్కాయ, పాలకూర, తమల పాకు మొదలగునవి సేంద్రియ పంటలు ఎలా పండుతాయో తెలుసు



కున్నారు. ఇలాంటి ఫీల్డ్ ట్రిప్స్ పిల్లల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించడమే కాకుండా, సుస్థిర వ్యవసాయం వైపు కొత్త తరం దృష్టిని మలుస్తాయని ప్రిథ్వీరాజ్ అన్నారు.

## పొగాకు ఉత్పత్తులు వాడకం

# ఆరోగ్యనికి హానికారం

- బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం
- అతిక్రమిస్తే రెండేళ్ల జైలు
- జిల్లా పొగాకు నియంత్రణ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి




**పటాన్ చెరు, అక్టోబర్ 16, (సిరి న్యూస్) :**పొగాకు నియంత్రణ చట్టం కఠినంగా అమలు చేస్తున్నామని, సంగారెడ్డి జిల్లా పొగాకు నియంత్రణ మండలి అధికారి విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. గురు వారం పటాన్ చెరు పట్టణం లో పొగాకు నియంత్రణ అవగాహన కల్పించడం కోసం ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత సంస్థ సిబ్బంది, పలు విద్య సంస్థల సందర్శించి విద్యార్థి విద్యార్థులకు పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాల లోని వివిధ దుకాణాల్లో పొగాకు ఉత్పత్తులు వాడకుండా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, అతిక్రమిస్తే జరిమానా తో పాటు రెండేళ్ల జైలు శిక్ష తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి విష్ణువర్ధన్రెడ్డి హెచ్చరించారు. పట్టణం లోని పరిధి లోనే పలు పాన్ షాపులు సందర్శించారు. చౌరస్తాలో18 సంవత్సరాలు పిల్లలకు పొగాకు వస్తువులు అమ్ముతుండగా పట్టుకొని షాప్ వారికి చట్టం 2003 సెక్షన్ 6 బి ప్రకారము 200 రూపాయల జరిమానా విధించారు. ఈ ప్రదేశాల్లో, పరిసర ప్రాంతాల్లో ధూమపానం చేస్తున్న వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ప్రచారంపై ప్రభుత్వం నిషేధం విధించింద న్నారు. 18 ఏళ్ల లోపు వారికి పొగాకు వస్తువులను అమ్మరాదని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు ధూమపానం సేవించడం, ఉత్పత్తుల అమ్మకం నిషేధమని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వివిధ షాపుల వారు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభీష్టం మేరకు డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక ?



- అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పార్టీ బలపేతానికి కృషి
- మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు
- జోగిపేటలో ఏఐసీసీ అబ్జర్వర్ ఆధ్వర్యంలో సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం
- కార్యకర్తల నుండి అభిప్రాయ సేకరణ



**ఆందోల్ అక్టోబర్ 16 (సిరిన్యూస్)** :అందోల్ నియోజకవర్గం జోగిపేట కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కార్యకర్తలు, మండల బ్లాక్ స్థాయి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం జరుగుతుందని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. గురువారం జోగిపేట పార్టీ ఆఫీసులో ఏఐసీసీ అబ్జర్వర్ , చిట్టిబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన సంఘటన సృజన్ అభియాన్ సమావేశంలో చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షులను ఎంపిక చేయడం శుభపరిమాణం అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పార్టీ కోసం కష్టపడే నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే వేసలు బాటు కలుగుతుందన్నారు. అందోల్ నియోజకవర్గం అన్ని మండల, గ్రామ, స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని ఎంపిక చేసే అధ్యక్షుడికి మనమంతా సంపూర్ణంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన మనమంతా కలిసి పనిచేసే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, సిద్దన్న పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్ డాకూరి శంకర్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ళ రేఖ ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నాని, మాజీ కౌన్సిలర్ రంగా సురేష్, మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ తోట్ల రామక్రిష్ణ, మాజీ కౌన్సిలర్ దుర్గయ్య, మార్పిడి చైర్మన్ శేరి జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుము యాదయ్య, డాకూరి శ్రీనివాస్, పోచయ్య, మండల అధ్యక్షుడు శివరాజ్, చోటు ఖాన్, అబ్బాస్ అలీ, నజీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులుగా జగదీశ్వర్

- గౌరవ అధ్యక్షులుగా పోచారం అశోక్
- ఏకగ్రీవంగా ఎన్నుకున్న సమాజం సభ్యులు



**పటాన్ చెరు, అక్టోబర్ 16, (సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు ఆధ్వర్యంలో గురువారం పటాన్ చెరు పట్టణం లోని ఉమామహేశ్వర ఆలయంలో పటాన్ చెరు నియోజకవర్గ అధ్యక్ష, గౌరవ అధ్యక్షులను ఎన్నుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ అధ్యక్షులుగా జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులుగా పోచారం అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో వీరశైవ లింగాయత్ సమాజం పటాన్ చెరు నియోజకవర్గ అధ్యక్ష, గౌరవ అధ్యక్షులను నియమించినందుకు గాను సమాజం పెద్దలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరశైవ లింగాయత్ సమాజం అభివృద్ధికి సభ్యులందరి సహాయ సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, ఉపాధ్యక్షులు అవంచ సుధాకర్, జాయింట్ సెక్రెటరీ నాగరాజు, జిల్లా సలహాదారు చెలిమిడ రాములు, కార్యదర్శి నీలకంఠం గంతల బసవరాజు, పటాన్ చెరు సమాజ గౌరవ అధ్యక్షులు ఆకుల శంకరప్ప, బీరంగూడ అధ్యక్షులు బసవరాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్, రాజేశ్వర్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోనాపురం శివకుమార్, సదాశివపేట మండల అధ్యక్షులు నాగేశ్వర్, చాట్ల రామకృష్ణ, సుభాష్, సుధాకర్, చంద్రమౌళి, నాగసంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా పనులు చేస్తే చర్యలు తప్పవు

**ఝరాసంగం అక్టోబర్ 16 (సిరి న్యూస్)** : ఝరాసంగం మండల పరిధిలోని ఛీలెపల్లి గ్రామ శివారులోని ఓ వేంచర్‌లో కొనసాగుతున్న పనులను తహసీల్దార్ తిరుమలరావు గురువారం పరిశీలించారు. ప్రభుత్వ అనుమతులు లెకుండా వెంచర్‌లో ఎలాంటి పనులు చేయరాదని ఒకవేళా చేసినా చర్యలు తప్పవన్నారు. నాలా పర్మీషన్, లేఅవుట్ పర్మీషన్‌లపై అక్కడ ఉన్న సిబ్బందితో ఆరా తీశారు. వేంచర్‌కు సంబందించిన అన్ని పర్మిషన్స్,డాక్యుమెంట్స్ తీసుకుని తహసీల్దార్ కార్యాలయానికి రావాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. అయన వెంట ఆర్ఐ సాయికిరణ్, సిబ్బంది లక్ష్మినారాయణ ఉన్నారు.

# ఆకతాయిల ఆగడాలకు చెక్

- 154 మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం
- జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్
- ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు
- పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్



**పటాన్ చెరు, అక్టోబర్ 16, (సిరి న్యూస్)** : శబ్ద కాలుష్యం కలిగించే వాహనాలు సీజ్ చేయడమే కాకుండా, వాటి యజమానుల పై కూడా శాఖా పరమైన చర్యలు తీసు కుంటామని పటాన్ చెరు డీ ఎస్ పీ ప్రభాకర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం గత మూడు రోజులుగా పటాన్ చెరు సబ్-డివిజన్ పరిదిలో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సామాన్య ప్రజానికానికి, వృద్ధులకకు, గర్భిణి స్త్రీలకు ఇబ్బంది కలిగే విధంగా బైక్ సైలెన్సర్ లను మార్పు చేసి పెద్ద శబ్దాలతో కూడిన మాడిఫైడ్ సైలెన్సర్స్ వినియోగిస్తూ శబ్ద కాలుష్యం కలుగ జేస్తున్న 154 మంది వాహన దారులను పట్టుకోని మోటర్ వెహికిల్ చట్ట ప్రకారం జరిమానా విధిస్తూ... అలాంటి వాహనాలకు ఉన్న మోడీఫైడ్ సైలెన్సర్ లను తొలగించి ఈ రోజు పాశ మైలారం ఏరియాలో రోడ్డు రోలర్ తో తొక్కిస్తు ధ్వంసం చేశారు. వాహదారులు ఎవరైనా వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్స్ వినియోగిస్తూ పట్టణ ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా శబ్ద కాలుష్యం చేస్తే సహించేదిలేదని, అట్టి వాహనాన్ని సీజ్ చేసి చట్టరిత్య కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు.

# మా భూములే లేవు గ్రామ సభ ఎందుకు

- మా భూములు లేవని వివరించిన ఛీలపల్లి వాసులు



**ఝరాసంగం అక్టోబర్ 16 (సిరి న్యూస్)** : జాతీయ ఉత్పాదక పెట్టుబడుల మండలి (నిమ్జ్)ఏర్పాటులో భాగంగా ఝరాసంగం మండల పరిధిలోని ఛీలెపల్లి,బర్దీపూర్ గ్రామాలలో భూ సేకరణ నిమిత్తం పట్టాదారులు,ప్రజల అభిప్రాయ సేకరణ నిమిత్తం గ్రామ సభ నిర్వహించాలని ప్రభుత్వం ప్రాథమిక ప్రకటన విడుదల చేసింది. ఛీలెపల్లి గ్రామంలో 51.52 గుంటలు, బర్దీపూర్ గ్రామంలో 4.18 గుంటలు భూమిని సేకరించాలని అందుకు గాను ఛీలెపల్లి గ్రామంలో తేది 16.10.2025న, బర్దీపూర్ గ్రామంలో 17.10.2025 ఉదయం 11.00 గంటలకు గ్రామ సభ నిర్వహించాలని నోటీస్‌లో పేర్కొంది. సంబందిత అధికారులు గురువారం ఉదయం ఛీలెపల్లి,ఛీలెపల్లి తండాలో గ్రామసభలు నిర్వహించడానికి ఏర్పాట్లుచేసి ముందుగా ఛీలెపల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడ గ్రామసభలో మాట్లాడుతూ భూసేకరణలో ప్రభుత్వం తీసుకుంటున్న భూమి సర్వే నెంబర్లు,రైతుల పేర్లు వివరించగా ఇవి మా గ్రామ పరిధిలో లేవని ఛీలెపల్లి తండా పరిధిలో ఉన్నాయని గ్రామస్తులు అధికారులకు వివరించారు. దీంతో అధికారులు అక్కడి నుండి వెనుదిరిగి ఛీలపల్లి తండా వైపు వెళ్ళి మార్గమధ్యం నుండి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఛీలెపల్లి తండాలో గ్రామసభ నిర్వహిస్తారని అక్కడి రైతులు గ్రామసభ వేదిక వద్దనే చాలా సమయం వేచి చూశారు. కాని అధికారులు ఎవ్వరు రాక పోవడంతో మిన్నకుండిపోయారు. మళ్ళి గ్రామసభ నిర్వహిస్తారా లేదా అన్న మీమాంస రైతుల్లో కనబడింది.

# నిజాయితీ చాటిన ప్రయాణికుడు

- రూ.49.29 లక్షల విలువ గల 39 తులాల బంగారం బిస్కెట్ అప్పగింత





**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):** సంగారెడ్డి కి చెందిన బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ వసుధ ప్రకాశ్ భార్యాభర్తలు వారు సికింద్రాబాద్ లో వాళ్ళ మనుమరాలి పెళ్లి కోసం 39 తులాల బంగారం కొనుక్కుని జూబ్లీ బస్టాండ్ నుండి తిరిగి సంగారెడ్డి బస్సులో వస్తుండగా వారు కూర్చున్న సీటు ప్రక్కన పడి పోయింది వారు ఇంటికి వెళ్లి చూసుకునే వరకు పర్స్ పడిపోయింది. అనే విషయం గమనించలేదు, అదే బస్సులో ఉన్న కోరంపల్లి కి చెందినా ప్రయాణికుడు సిహెచ్.దుర్గయ్య అనే ప్యాసింజర్ ఆ పర్స్ నీ గమనించి ఆర్టీసీ బస్సు కండక్టర్ శ్రీధర్ రెడ్డి కి అంద జేయడం జరిగింది. ఈ పర్స్ నీ సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్ సమక్షంలో సంబంధిత ప్రయాణికులు వసుధ, ప్రకాశ్ దంపతులకి అందజేయడం జరిగింది. ఆ పర్సు లో 49.29 లక్షల విలువ గల 39 తులాల బిస్కెట్ బంగారం ఉన్నది. నిజాయితీగా మానవత్వాన్ని చాటిన ఆర్టీసీ ప్రయాణికుడు, దుర్గయ్యని సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్ సన్మానించడం జరిగింది. టిజిఎస్ ఆర్టీసీ సంస్థ సంగారెడ్డి డిపో సిబ్బంది, దుర్గయ్య ని అభినందిస్తూ, వసుధ ప్రకాశ్ ప్రత్యేక అభినందనలు, మరియు హృదయ పూర్వక కృతజ్ఞతలుతెలియజేయడం జరిగింది.

# ఇస్నాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయగాథ



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 16 (సిరి న్యూస్) :** దక్షిణ భారతదేశ స్థాయిలో పుదుచ్చేరిలో జనవరి-2025 నెలలో జరిగిన రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో చక్కటి ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన సంగారెడ్డి జిల్లాలోని ఏకైక పాఠశాల- జెడ్ పి హెచ్ ఎస్ ఇస్నాపూర్, వచ్చేనెల 18వ తేదీ నుండి 23వ తేదీ మధ్యప్రదేశ్ భోపాల్ లో జరిగే జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారు. విద్యార్థులు అంకిత్ కుమార్, శాంసన్ రూపొందించిన ప్రయోగం రైతులకు రాత్రి సమయంలో సహాయపడే వినూత్న ఆవిష్కరణగా ప్రశంసలు అందుకుంది. సాధారణంగా రైతులు రాత్రి సమయాలలో పంట పొలాల్లో నడిచేటప్పుడు పాముకాటుకు గురయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి, దీని నుండి కాపాడుకోవ డానికి ఈ విద్యార్థులు తయారుచేసిన లైఫ్ సేవర్ స్టిక్ ఎంతగానో ఉపయోగప డుతుంది. వీరు దీనికి అమర్చిన ఒక వైబ్రేటింగ్ మోటార్ ద్వారా, ఆ కర్ర భూమికి తాకిన ప్రాంతం నుండి సుమారుగా 6 మీటర్ల వరకు వైబ్రేషన్ (కంపనాలు) జనించడం వలన ఆ వ్యక్తి దగ్గరికి క్రిమి కీటకాలు, పాములు వంటివి రాకుండా ఉంటాయి. ఈ కర్రలోనే క్రింది భాగంలో ఎల్ఈడీ లైట్లు కూడా అమర్చడం జరిగింది దాని ద్వారా దారి కూడా సులభంగా కనిపిస్తుంది, అదేవిధంగా ఈ కర్రలో అత్యవసర సమయంలో వాడుకోవడానికి ఫస్ట్ ఎయిడ్ కిట్ ని కూడా అమర్చడం జరిగింది. ఇంకా దీనిలో ఎస్ఓఎస్ సిస్టం అమరచడం ద్వారా అత్యవసర పరిస్థితులలో వారి సన్నిహితులకు, అంబులెన్స్ కు, పోలీస్ వారికి ఈ కర్ర ద్వారా సందేశం కూడా వెళ్తుంది. ఇది రూపొందించడంలో వారి గైడ్ టీచర్ భాస్కర్ దేశ్ ఎంతో సహకరించారు. జాతీయ స్థాయికి ఎంపికైనందుకు విద్యార్థులను, గైడ్ టీచర్ ను మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయశ్రీ ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి అభినందించారు.

# 69వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ -14 కబడ్డీ టోర్నమెంట్

- 2025-26 పటాన్ చెరులో ఉత్సాహంగా సాగిన నేటి మ్యాచ్‌ల వివరాలు
- బాలుర విభాగం కబడ్డీ విభాగంలో నేటి ఫలితాలు

ఆదిలాబాద్ జిల్లా-మహబూబ్నగర్ జిల్లాపై (43-23) పాయింట్ల తేడాతో విజయం సాధించింది. నిజామాబాద్ జిల్లా-హైదరాబాద్ జిల్లాపై (45-41) పాయింట్ల తేడాతో గెలుపొందింది. మెదక్ జిల్లా -వరంగల్ జిల్లాపై (55-29) పాయింట్ల తేడాతో ఘన విజయం సాధించింది. నల్గొండ జిల్లా-కరీంనగర్ జిల్లాపై (60-48) పాయింట్ల తేడాతో గెలుపొందింది.

**బాలికల విభాగంలో నేటి ఫలితాలు :**

వరంగల్ జిల్లా -ఆదిలాబాద్ జిల్లాపై (44-40) పాయింట్ల తేడాతో విజయం సాధించింది.

నిజామాబాద్ జిల్లా -కరీంనగర్ జిల్లాపై (70-58) పాయింట్ల తేడాతో గెలుపొందింది. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్ (56-56) పాయింట్లతో డ్రాగా ముగిసింది. టోర్నమెంట్ మిగతా మ్యాచ్‌లు రేపు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

**(సాయంత్రం 06:00 గంటల వరకు అందిన ఫలితాలు)**

# బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం
- మండల విద్యాధికారి పౌలీనా



**గుమ్మడిదల, అక్టోబర్ 16 ( సిరి న్యూస్) :** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ మరియు 9వ తరగతి విద్యార్థుల కోసం సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణా పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గుమ్మడిదల మండల విద్యా అధికారి వై. పౌలీనా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యా ధికారి మాట్లాడుతూ సైబర్ ప్రపంచం లో జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణాపై పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఏ.వి.ఎస్.ఎన్. ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు మరియు వీడియోల ద్వారా సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణా పద్ధతులు వివరించారు. ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్త, అవగాహన మరియు అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారమివ్వడం ఎంతో అవసరమని ఆయన సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్ రావు , పాఠశాల ఉపాధ్యాయులు విజయరాణి , విశ్వనాథ్ రావు , రాధ, శ్రీదేవి, విజయ కుమార్, సత్య శ్రీ, వాణి, పద్మ జ్యోతి పాల్గొని విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే ఈ ప్రయత్నాన్ని అభినందించారు.

# మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులు




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 16 (సిరి న్యూస్) :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జనగణమన ఫౌండేషన్ సహాయముతో ఎనిమిది వారాలపాటు అమ్మాయిలకి సెల్ఫ్ డిఫెన్స్ కోర్సును నేర్పడము జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. తమ కళాశాల విద్యార్థినులకు జనగణమన ఫౌండేషన్ సహకారంతో 8 వారాల సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులో భాగంగా విద్యార్థులలో మానసిక, శారీరక సామర్థ్యాలను పెంపొందించుటకు ఈ సెల్ఫ్ డిఫెన్స్ కోర్సును ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కోర్సు శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఊషూ మరియు కుంగ్ ఫు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. విద్యార్థినుల ఆత్మరక్షణకై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమము తమ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రవీణ గారి ప్రోత్సవముతో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమ నిర్వహకులు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అశ్విని తెలిపినారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన షీ టీం ప్రతినిధులు రవీందర్, సంతోషి మాట్లాడుతూ విద్యార్థులను ఎవరైనా ఏ రూపంలో వేధించిన, ఎటువంటి ఇబ్బందులు కలిగించిన తమకు తెలియజేయాలని, తాము అన్ని రకాల సహాయ సహకారాలను విద్యార్థినులకు అందిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఉషూ కోచ్ మల్లేశం, కళాశాల సాధికారిత విభాగము కన్వీనర్ డాక్టర్ ఆర్ సుమతి దేవి, జనగణమన పౌండేషన్ ఇంచార్జ్ శివ, అధ్యాపకులు డాక్టర్ సరోజినీ, డాక్టర్ వాణి, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.